ప్రజాశక్తి - తుళ్లూరు: పెండింగ్ జీతాలతో పాటు తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాజధాని పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరసనలు, ధర్నాలు బుధవారం నాటికి మూడో రోజుకి చేరాయి. తుళ్లూరులో ధర్నా, వెలగపూడిలో నిరసన తెలిపారు. కార్మికుల ధర్నా,నిరసనల నేపథ్యంలో రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి బుధవారం తుళ్లూరులో ఒక ప్రకటన విడుదల చేశారు.సూపర్ వైజర్‌ల వేధింపులు,పని ఒత్తిడి తట్టుకోలేక సచివాలయానికి సమీపంలో ఉన్న అయినవోలులోని పారిశుద్ధ్య కార్మికులు బుధవారం పని చేయడానికి వచ్చి సూపర్ వైజర్ నవీన్ వేధింపులతో వెనక్కు వెళ్లిపోయారని చెప్పారు. పని ఒత్తిడి తట్టుకోలేక అసెంబ్లీకి ఆనుకొని ఉన్న మందడంలో ఇప్పటికే నలుగురు కార్మికులు పని మానివేశారని,మిగతా గ్రామాల్లో కూడా పారిశుద్ధ్య కార్మికులు పని మానేసేందుకు సిద్ధమవుతున్నారని దీనంతటికీ అధికారులు, సూపర్ వైజర్‌ల వేధింపులే కారణమని రవి అన్నారు.రోజుకో కొత్త రకం పనులు కార్మికులకు పురమాయిస్తున్నారని, పెండింగ్ జీతాల గురించి తమను అడగకూడదని వార్నింగ్ ఇస్తున్నారని, పిఎఫ్ ,ఈఎస్ఐతో కూడా తమకు సంబంధం లేదని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేము చెప్పిన పని ఏ ఊరు వెళ్లి చేయమంటే ఆ వూరు వెళ్లి కచ్చితంగా చేయాల్సిందేనని ఆర్డర్లు జారీ చేస్తున్న నేపథ్యంలో విసిగిపోయిన పారిశుద్ధ్య కార్మికులు పని మానేసేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు.అయినవోలులో గతంలో 14 మంది పారిశుధ్య కార్మికులు పనిచేయగా,ఐదుగురు కార్మికులు మానేశారని ప్రస్తుతం 9 మంది కార్మికులు పనిచేస్తుండగా వీరిలో ఇద్దరిని ఇతర గ్రామాలకు పంపిస్తుండటంతో ఏడుగురు పని భారంతో ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.మందడంలో గతంలో 26 మంది కార్మికుల పని చేయగా నలుగురు మానివేశారని, 22 మందిలో ఇప్పుడు మరో నలుగురు మానివేయడంతో 18 మంది మాత్రమే మిగిలారని అన్నారు.గ్రామాలలో పెద్దలు జోక్యం చేసుకోకపోతే గ్రామాలు చెత్త డంపులుగా మారే ప్రమాదం రాబోతుందని అన్నారు.తెలవారక ముందే పనిలోకి వచ్చి గ్రామాలను శుభ్రం చేస్తూ పారిశుధ్యం మెరుగుపరుస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల సూపర్ వైజర్ ల వేధింపులకు వ్యతిరేకంగా, గ్రామాల్లో పెద్దలు కూడా గొంతు ఎత్తాలని, కార్మికులకు మద్దతుగా నిలవాలని రవి కోరారు.పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.అధికారులు స్పందించకుంటే కార్మికులు,కార్మికుల కుటుంబ సభ్యులతోఆందోళనలను ఉధృతం చేస్తామని రవి హెచ్చరించారు.

చైతన్యంతోనే వినియోగ దారుల హక్కులకు రక్షణ


మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ప్రజాశక్తి-గుంటూరు: దేశ జనాభాలో అధికంగా ఉన్న యువత, విద్యార్థులలో వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ద్వారానే జరుగుతున్న అన్యాయాలపై పోరాడవచ్చునని ది గుంటూరు వినియోగదారుల కౌన్సిల్ కార్యదర్శి టి.వి.కృష్ణమూర్తి పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఆర్థిక ప్రగతికి వినియోగదారుడే రారాజు అని, అన్ని ప్రభుత్వాలు చెబుతున్నా, వాస్తవానికి చట్టాల రూపకల్పనలోగానీ, అమలులోగానీ, పాలకవర్గాల అధికారుల నిర్లక్ష్యం వల్లనే వినియోగదారుడు దారుణమైన దోపిడీకి గురవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తూనికలు, కొలతలు, రవాణా వ్యవస్థలపై నియంత్రణ లోపించడం ద్వారా వినియోగదారుడు పెద్ద ఎత్తున నష్టపోతున్నాడని చెప్పారు. అనేక రకాల వస్తువుల తయారీలో టోల్ ఫ్రీ నంబర్లు ఇస్తున్నారని నాణ్యత లోపాలు ఉంటే టోల్ ఫ్రీ కస్టమర్ కేర్ నెంబర్లు, వినియోగదారుల కోర్టుల ద్వారా సంబంధిత నష్టపరిహారాన్ని రాబట్ట వచ్చునని తెలిపారు. నేషనల్ గ్రీన్‌కోర్ జిల్లా కో-ఆర్డినేటర్ డి.తిరుపతిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వినిమయదారుల సంఘ నాయకులు రామకష్ణారావు, విజయలక్ష్మి, ప్రజ్ఞ పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్, ప్రిన్సిపల్ నాయుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పల్నాడుజిల్లా, ముప్పాళ్ళ మండలం, చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన అన్నపరెడ్డి వేణుమాధవరెడ్డి తండ్రి జగన్నాథరెడ్డికి చెందిన పాస్‌పోర్టు పోయినది. హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్టు కార్యాలయం జారీ చేసిన **K 8565343** నెంబరు గల పాస్‌పోర్టు పోయినది. 15-12-2022 తేదీన చాగంటివారిపాలెం నుండి నరసరావుపేట ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
అన్నపరెడ్డి వేణుమాధవరెడ్డి, తండ్రి : జగన్నాథరెడ్డి,
చాగంటివారిపాలెం, ముప్పాళ్ళ మండలం,
పల్నాడుజిల్లా. సెల్ : 9052420998

పాస్‌పోర్టు పోయినది

గుంటూరు జిల్లా, గుంటూరు నగరం, నగరంపాలెం, గోరెలదొడ్డి, డోర్ నెం:26-14-55/2 నివాసి అయిన యరసాని వెంకట్రావు గారి కుమారుడు యరసాని సాయి రితీష్ గారి పాస్‌పోర్టు నెం.**W1061937** ఈ నెల అనగా 08-03-2023 వ తేదీన గుంటూరు నుండి తెనాలికి ఆటోలో ప్రయాణం చేస్తుండగా మార్గం మధ్యలో జారిపోయినది. నేను మరల వెనుతిరిగి వచ్చిన మార్గంలో వెతికిననూ నా పాస్‌పోర్ట్ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
యరసాని సాయి రితీష్,
సెల్ నెం:6303963914

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, పిడుగురాళ్ళ
ఐ.ఎ. 114/2022 ఇన్ ఓ.యస్. 40/2022

బిట్వీన్ :
చింతలపూడి చిన వీరాంజనేయులు ... వాది
అండ్
బండ్ల సాంబశివరావు ... ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది దగ్గర డబ్బులు తీసుకొని ప్రతివాది చెల్లించనందున వాది, ప్రతివాదిపై పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో దావా వేసియున్నారు. ఆ రోజు నుండి ప్రతివాదికి ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపినను, సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కాబట్టి కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం పబ్లిక్ నోటీసు ఇచ్చియున్నాము. ది. 6-4-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరుగాని, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని వచ్చి వాదన వినిపించుకోవలసినదిగా కోరుతుఅన్నము. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదాతేది: 6-4-2023

ఇట్లు
కోపూరి వెంకటేశ్వర్లు,
వాది తరపు న్యాయవాది,
పిడుగురాళ్ళ.
సెల్ : 99891 62734.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో, నరసరావుపేట
ఐ.పి. నెం. 46/2022

బిట్వీన్ :
పిల్లి శేషుబాబు ... పిటీషనర్
వర్సెస్
పిరాటి కాకులేశ్వరరావు మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్

1) పిరాటి కాకులేశ్వరరావు S/o సీతారామయ్య, నివాసం కొత్తపేట, తెనాలి పట్టణం & మండలం
2) దొరెడ్ల రమాదేవి, W/o సుబ్బారావు, నివాసం : మారిస్‌పేట, తెనాలి టౌన్ & మండలం
3) పద్మనాభుని పద్మజ W/o సుధాకరరావు, సాలిపేట, తెనాలి టౌన్ & మండలం
4) చందు స్వరాజ్యలక్ష్మి W/o రామమోహనరావు, నివాసం : నాజర్‌పేట, తెనాలి టౌన్ & మండలం
5) దుద్దు విజయసునీల్‌కుమార్ S/o సాంబశివరావు, నివాసం : ఉప్పుబజార్, తెనాలి టౌన్ & మండలం
6) పసుపులేటి నాగమోహనరావు, S/o అప్పయ్య, రామలింగేశ్వరపేట, తెనాలి టౌన్ & మండలం
7) యర్రమోతు వీరరాఘవమ్మ W/o మోహనరావు, రామలింగేశ్వరపేట, తెనాలి టౌన్ & మండలం
8) పసుపులేటి అంకలక్ష్మి W/o నాగమోహనరావు, రామలింగేశ్వరపేట, తెనాలి టౌన్ & మండలం
9) కోంకిమాల వెంకట రామసుబ్బారావు S/o చెంచయ్య, సాలిపేట, తెనాలి టౌన్ & మండలం
10) షేక్ భాషా S/o జానీ, నివాసం : సాలిపేట, తెనాలి టౌన్ & మండలం
11) కనమర్లపూడి దామోదరరావు, S/o సుబ్బారావు, మారిస్‌పేట, తెనాలి టౌన్ & మండలం
12) జవ్వాజి శ్రీనివాసరావు, S/o సుబ్రమణ్యం, కొత్తపేట, తెనాలి టౌన్ & మండలం
13) రావెల బ్రహ్మయ్య, S/o కోటేశ్వరరావు, యన్.జి.ఓ. కాలనీ, నరసరావుపేట టౌన్ & మండలం
14) గుంజి వెంకటేశ్వర్లు S/o దిబ్బయ్య, అరండల్‌పేట, నరసరావుపేట టౌన్ & మండలం
15) ఉప్పలపాటి రామలింగయ్య, S/o నాసరయ్య, నవోదయ నగర్, నరసరావుపేట టౌన్.
16) బత్తుల శ్రీనివాసరావు, S/o వెంకయ్య, అరండల్‌పేట, నరసరావుపేట టౌన్

... రెస్పాండెంట్స్

సదరు పై నెంబరు ఐ.పి.లోని పిటీషనరు తనను ఇన్సాల్‌వెంటుగా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్స్‌పై ఐ.పి. దాఖలు చేసియున్నాడు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ఈ ఐ.పి.లో చూపిన రెస్పాండెంట్స్ కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా వున్న యెడల శ్రీ కోర్టువారి ఎదుట ది. 31-3-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది : 31-3-2023
(కోర్టువారి ఉత్తర్వులతో)
చంద్ర రాజేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
అరండల్‌పేట, నరసరావుపేట.
సెల్ : 99493 95368

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
O.S.No:471/2017

బిట్వీన్:
అంకెం సుబ్బాయమ్మ వగైరా .... వాదులు
మరియు
మొహమ్మద్ అబ్దుల్ మునీర్ వగైరాలు ....ప్రతివాదులు
టు,
డి-2: షేక్ జిలానీ, తండ్రి. సుభాని నివాసము, డోర్ నెం:18-40-79, లాంచెస్టర్ రోడ్, సంగడిగుంట, గుంటూరు.

పై నెంబరు దావాలో 2 ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 03-04-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ తరపు అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-04-2023

జూపూడి రంగరాజు,
జూపూడి యజ్ఞదత్,
వాదులు తరపు అడ్వకేట్స్,
రైలుపేట, గుంటూరు.
సెల్:9618398390

నా క్లైంట్స్ అయిన బహుజంకు రవితేజ,బహుజంకు ప్రవీణ్ కుమార్ మరియు బహుజంకు శాంతి వారి వలన సంజాయిషీ పొంది యావన్ మందికి తెలియచేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని వారు ముగ్గురు నడకుదుటి ఈశ్వరుడు కుమారుడు నడకుదుటి రవి వీరి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఏజెంట్ అయిన బహుజంకు వెంకటనారాయణ గారి కుమారుడు బహుజంకు వెంకట రామాంజనేయులు గారి పేర ఒక దస్తావేజు ను 125/2018 గా దుగ్గిరాల సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ అయి నేటి వరకు అమలులో ఉన్నది. అట్టి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హెూల్డర్ నుండి క్రింద పేరుకొన్న షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయదలచి ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈరోజు నుండి వారం రోజులు లోపు తెలపవలెను. తరవాత వచ్చు ఎట్టి అభ్యంతరములైన నా క్లైంటులను బైండు చేయి జాలవని తెలియపరచబడుతున్నది.

కొనుగోలు చేయదలచిన ఆస్తి యొక్క వివరములు

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం గొడవర్రు గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన గొడవర్రు గ్రామ డి. నెం. 13-2రు దాఖలా గొడవర్రు గ్రామ ఓల్డ్ డోర్ నెం 1-1 ప్రస్తుత డోర్ నెం. 1-52, ఓల్డ్ అసెస్మెంట్ నెంబర్ 278, ప్రస్తుత అసెస్మెంట్ నెంబర్.52, రు గల పూరింటికి హద్దులు:
తూర్పు: పసుపులేటి కోటయ్య గారి స్థలం హద్దు
దక్షణం: నడకుదుటి కోటయ్య గారి స్థలం హద్దు
పడమర: పంచాయితీ బజారు హద్దు
ఉత్తరం: నడకుదుటి ఓంకారం గారి స్థలం వద్దు ఈ హద్దులు మధ్య చ.గ. 217.8లు లేక చ. మీ. 182.10ర్లు ఖాళీ నివేసిన స్థలం అందలి పూరింటితో సహా

జానపతి రవికుమార్, అడ్వకేట్
ఫోన్ నెం :7013572607

మహారాజశ్రీ గౌ॥ నర్సరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి, నర్సరావుపేట వారి కోర్టులో
ఐ.పి. నెం. 55/2019

సూరె నరేంద్ర ... పిటీషనర్
ఎదిరి
1) గూండా ఆంజనేయులు మరియు
17 మంది ఇతరులు ... రెస్పాండెంట్స్
టు
R3 : దివ్య ఫార్మా, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్, డోర్ నెం. 7-8-32, పాత పోలీస్‌స్టేషన్ రోడ్డు, నరసరావుపేట.
R7 : మానస ఫార్మా, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్, డోర్ నెం. 1-12-23, బరంపేట, నరసరావుపేట.
R17 : ప్రవళిక మెడి నీడ్స్, డోర్ నెం. 11-475-479, యస్ అండ్ బి ఎస్టేట్స్, ప్లాట్‌నెం. 327, సత్తెనపల్లి రోడ్, సాయిబాబా గుడి వెనుక, నరసరావుపేట.

పైన తెలిపిన పిటీషనర్, మీపై దివాళా పిటీషన్‌ను దాఖలు చేసి మీకు ఎన్నో పర్యాయములు గౌరవ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టువారు మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయ వలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కనుక పైన తెలిపిన పిటీషన్ నందు మీకు ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల ది. 11-04-2023వ తేదీన ఉదయం 10-00 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై మీ మీ అభ్యంతరములు తెలియ పరచగలరు. లేనియెడల సదరు కేసు మీ పరోక్షములో తీర్మానించబడును.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదాతేది : 11-04-2023

నక్కా రమేష్‌బాబు,
శ్రీమతి కోటేశ్వరమ్మ,
న్యాయవాదులు,
పాత గవర్నమెంటు హాస్పిటల్ ఎదురు,చిలకలూరిపేట.
సెల్ : 9848850512, 9441276128

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో, నరసరావుపేట
ఎస్.ఓ.పి. నెం. 2/2023

బిట్వీన్ :
1) బత్తుల ఆదిలక్ష్మి
2) బత్తుల శివ
3) బత్తుల ప్రసాద్
4) బత్తుల నాగార్జున ... పిటీషనర్లు
వర్సెస్
1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పల్నాడుజిల్లా కలెక్టరు, నరసరావుపేట ద్వారా
2) ఏకశిరి అలియాస్ బత్తుల సీతమ్మ
3) బత్తుల శివ
4) బత్తుల శ్రీను
5) తహశీల్దార్, వినుకొండ
6) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, NSJC O&M and షిఫ్ట్ డివిజన్, వినుకొండ ... రెస్పాండెంట్స్

యిందలి 6వ రెస్పాండెంట్ కార్యాలయంలో బత్తుల రమణ తండ్రి : అంకాలు లస్కరుగా పనిచేయుచూ ది.16-1-2022వ తేదీన మరణించియున్నందున యందలి పిటీషనర్లు మృతుని భార్య మరియు సంతానము అయి వున్నందున వారు అన్ని రకాల లబ్దులు పొందుటకు పైన తెలిపిన కోర్టులో వారసత్వ పత్రం నిమిత్తం ఈ పిటీషన్ వేయగా కోర్టువారు ఈ పత్రికాముఖంగా బహిరంగ నోటీసు నిమిత్తం ఆర్డరు వేసియున్నారు. ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు వున్న ది. 27-3-2023 ఉదయం 10-30 గం.లకు పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలియజేసు కోవలసినది. లేనిచో పిటీషనర్లు కోరిన పరిహారము కోర్టువారు నిర్ణయించెదరు.
కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది: 27 మార్చి 2023
నరసరావుపేట,
తేది:15-3-2023

సాంబశివరావు కొండా, M.A., LL.M.,
కె.ఆనంద్‌కుమార్, B.Com, LL.B.,
యం.సుబ్బారావు, B.A. LL.B.,
పిటీషనర్ తరపు న్యాయవాదులు

కల్తీ ఆహార పదార్థాలపై నిరంతర నిఘా

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్

ప్రజాశక్తి-నరసరావుపేట

కల్తీ ఆహార పదార్థాలపై నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ కల్తీ రహిత ఆహార పదార్థల జిల్లా గా చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని డాక్టర్. బిఆర్.అంబేద్కర్ స్పందన హాల్‌లో ప్రపంచ వినియోగధారుల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీక్ష మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు వారి విధులకు అనుగుణంగా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో నెలకు ఒక్కసారైనా వినియోగధారులకు జరుగుతున్న మోసాలపై జిల్లా స్థాయిలో ఆయా వ్యాపార నిర్వాహకులతోను, వినియోగధారులకు కలిపి అవగాహన కల్పించాలని ఆదేశించారు. వినియోదారులు మోసపోతే అందుకు కారణం అయిన సంస్థలు,వ్యాపార లావాదేవీలు నిర్వహించే కంపినీలపై తనిఖీలు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నడుస్తున్న ఆధునిక సమాజంలో సాంకేతిక వ్యవస్థ వచ్చిన ఆన్ లైన్ వ్యాపార లావాదేవీలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయని అడ్రస్ లేకుండా కంపెనీలు కోకొల్లలుగా పుట్టు కొస్తున్నాయని, వారు చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. నెలలో ఒకరోజు తూనికలు, కొలతల శాఖ(లీగల్ మెట్రాలజీ), ఫుడ్ అండ్ కంట్రోల్ శాఖ, సచివాలయ శాఖ ఉద్యోగులతో కలిసి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్యాస్ కంపెనీలు, ఆయిల్ కంపెనీలు, చౌక ధరల దుకాణాలు, కొనుగోలు కేంద్రాలు, వ్యాపార లావాదేవీలు జరిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వినియోగదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించి సకాలంలో విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం వినియోగ ధారులకు కలిగే ప్రయోజనాలు, ఇబ్బందులు వచ్చినప్పుడు ఫిర్యాదు చేసేందుకు వీలుగా టోల్ ఫ్రీ నంబర్ గోడ పత్రికలు, వినియోగ దారుల అవగాహన పుస్తకాలను జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,జిల్లా సివిల్ సప్లయ్ అధికారి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వినియోగదారుల హక్కుల ఫోరం అధ్యక్షులు చేగు వెంకటేశ్వర రావు, మహిళా అధ్యక్షురాలు కష్ణ కుమారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివశంకర్, తదితరులు



కిట్లను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

టిబి బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి- నరసరావుపేట:టిబి పేషంట్‌లకు రెండో విడత పౌష్టిక ఆహార కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శివ శంకర్ ప్రకాష్ నగర్‌లోని భువనచంద్ర టౌన్ హాలులో బుధవారం ప్రారంభించారు. ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ మిత్ర పథకం ద్వారా రూ.700 విలువ చేసే కిట్లలో రెండు కిలోల బియ్యం, కందిపప్పు కేజీ, వేరుశనగపప్పు, గోధుమపిండి, నూనె, బెల్లం రాగి పిండి మరియు పెసలు ఉన్నాయన్నారు. పౌష్టికాహార కిట్లను పొందిన వారు సక్రమంగా పౌష్టికాహారిని వినియోగించుకోవాలని కోరారు. సుమారు 600 మంది టీవీ పేషెంట్లకు కిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి అధికారి డాక్టర్ పద్మావతి, కో-ఆర్డినేటర్ రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్ :జూనియర్ ఇంటర్ పరీక్షలు మొదటి రోజు బుధవారం పట్టణంలో ప్రశాంతంగా జరిగాయి . పట్టణంలో 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలకు 1559 మంది విద్యార్థులు హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్ హాజరు అయ్యారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని ఏమాత్రం ఆలస్యమైన పరీక్షా కేంద్రాలలో అనుమతించబోమని అధికారులు ముందుగానే హెచ్చరించడంతో విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ఏటువంటి ఆసౌకర్యాలు కలగకుండా అధికారులు ముందుజాగ్రత్తలు వహించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు ప్రత్యేక గస్తీ నిర్వహించారు.



ఎజెంట్లతో మాట్లాడుతున్న పి. వెంకటస్వామి

పొదుపు ఖాతాలను సేకరించండి

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్:చిన్న మొత్తాల పొదుపు పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించి పొదుపు ఖాతాల సేకరణ పై పోస్టల్ ఏజెంట్లు దృష్టి సారించాలని నర్సరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి పోస్టల్ ఏజెంట్లను ఆదేశించారు. సత్తెనపల్లి స్టేషన్ రోడ్డులో ఉన్న ప్రధాన తపాలా కార్యాలయంలో ఏజెంట్లతో పోస్టల్ సూపరిటెండెంట్ వెంకటస్వామి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోస్టాఫీసు పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పొదుపు పథకాల్లో పెట్టుబడి పెడితే మీ సొమ్ముకు భద్రత వుంటుందని అన్నారు. రికరింగ్ డిపాజిట్ , నేషనల్ సేవింగ్స్ తపాలా జీవిత భీమా గ్రామీణ తపాలా భీమాలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పోస్టు మాస్టర్ జె రామకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆదా కోసం ఈ బాక్స్‌లు ఏర్పాటు

ప్రజాశక్తి - దాచేపల్లి:వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పల్నాడు జిల్లా దాచేపల్లి మండల పరిధిలోని తక్కెళ్లపాడులో ఉదయం,మధ్యాహ్నం సమయాల్లో విద్యుత్ వృథా కాకుండా ఈ బాక్స్‌లను ఏర్పాటు చేసినట్లు గ్రామ వైసిపి కన్వీనర్ మేడతి నరసింహారావు తెలిపారు. గ్రామంలో 4 ప్రాంతాల్లో ఈ బాక్స్‌లను అమర్చామని తెలిపారు. ఉదయం 6:30కి ఈ బాక్స్‌లు ఆఫ్ చేసి సాయంకాలం మరల తిరిగి స్విచ్ ఆన్‌చేస్తే మధ్యాహ్నం సమయంలో విద్యుత్ ఆదా ఆవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ వేమూరి సుధీర్ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తలపెట్టిన సంగ్రామ పాదయాత్ర బుధవారం తుళ్లూరు చేరుకుంది. నాయకులు,కార్యకర్తలు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం సుధీర్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానన్న బిజెపి ఈ దేశాన్ని 9ఏళ్ల నుంచి పరిపాలిస్తూ వర్గీకరణ చేయకుండా మాదిగలను నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 4న విజయవాడ నగరం ముట్టడి పిలుపును విజయవంతం చేయాలని కోరారు. దళిత బహుజన జేఏసీ అమరావతి కన్వీనర్ చిలకా బసవయ్య సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కన్వీనర్ చందోలు విక్టర్ పాల్ మాదిగ,ఎంఎస్‌పి ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ కూచిపూడి సత్యం మాదిగ, తాడికొండ నియోజకవర్గ కన్వీనర్ పల్లె పోగు రాజారావు మాదిగ, మాదిగ మహిళా సమైక్య నాయకురాలు జ్యోతి మాదిగ పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న నాయకులు

సీనియర్ జర్నలిస్ట్ రామ్మూర్తి కన్నుమూత

ప్రజాశక్తి-రొంపిచర్ల

మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాదిరాజు రామ్మూర్తి(62) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఈనాడు, ఆంధ్రభూమి దినపత్రికలలో సుదీర్ఘ కాలం విలేకరిగా పనిచేశారు. ప్రస్తుతం ఫ్రీలాన్ జర్నలిస్ట్‌గా కొనసాగుతున్నారు. గ్రామంలో ఆయన స్వగృహంలో ఆయన పార్థివ దేహాన్ని సిపిఎం నాయకులు కామినేని రామారావు, సరికొండ వెంకటేశ్వరరాజు, బి.నాగేశ్వరావు, ఏ. నాగేశ్వరావు, నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ డా.చదలవాడ అరవిందబాబు, గోదా రమేష్ కుమార్, టిడిపి, వైసిపి, సిపియం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పలువురు జర్నలిస్టులు సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, పల్నాడు జిల్లా వైసిపి యువజన విభాగం, టిడిపి నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పి.గోవిందరెడ్డి, వి.శివరామయ్య, జి.నరసింహారావు, మండలప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జి.వి.సాంబశివారెడ్డి,బుజ్జిబాబు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు, ఎం. రామ్మూర్తి (ఫైల్)

మహిళ అదశ్యం

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని సిరిపురానికి చెందిన దుప్పలపూడి నాగరాజు తన భార్య కనిపించడం లేదని మేడికొండూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. నాగరాజుకి మండలంలోని విడుదల గ్రామానికి చెందిన రూద్దు ఆలియాస్ రాణితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు మగపిల్లలు ఉన్నారు. మంగళవారం సిరిపురంలో భర్త నాగరాజు మధ్యాహ్న సమయంలో బజారుకు వెళ్లి వచ్చేలోపు ఇంట్లో ఉండాల్సిన రాణి ఇంట్లో కనిపించకుండా పోయింది. ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసి కనుక్కొనగా అక్కడకు రాలేదని ఆమె తల్లిదండ్రులు తెలిపారు దీంతో బంధువుల వద్ద విచారించినప్పటికీ ఎలాంటి ఆచూకీ దొరకలేదు. దీంతో మేడికొండూరు పోలీస్ స్టేషన్లోలో ఫిర్యాదు చేయగా, మహిళ అదశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులుగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి-నరసరావుపేట :పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షునిగా వైసిపి కేంద్ర కార్యాలయం నుండి బుధవారం ఉత్తర్వులు జారీ చేసి తనను నియమించినట్లు కర్నాటి కృష్ణ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాకు చెందిన పలువురు దివ్యాంగులు నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కర్నాటికృష్ణ మూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో దివ్యాంగుల కార్యాలయం ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డితో కలిసి పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయ ఇంచార్జి కటారు శ్రీనివాసరావు, కె.గంగయ్య, లక్ష్మి, కె.ఆంజనేయులు, జి.వెంకటేష్, శ్రీను,వెంకట కోటయ్య, పట్టణ వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు కె.స్వామి తదితరులు పాల్గొన్నారు.



కర్నాటి కృష్ణమూర్తిని సన్మానిస్తున్న దివ్యాంగులు



నివాళులర్పిస్తున్న షేక్ జాన్‌సైదా

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలోని 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీకి చెందిన నాగమల్లి శ్రీనివాసరావు బుధవారం గుండ పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా వారి గృహానికి వెళ్లి శ్రీనివాసరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని జాన్ సైదా అందచేశారు. ప్రోతవరం సర్పంచ్ భాషా, ఎంవి రత్నారెడ్డి, ఎం.శేషిరెడ్డి, ఎన్. శ్రీకాంత్ శ్రీనివాసరావు భౌతికాయానికి నివాళులర్పించారు

నాలుగేళ్లలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-ఈపూరు

సీఎం జగన్ పాలన నాలుగేళ్లలో ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు దిశగానే సాగిందని రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఊడిజర్ల గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు ఇంటింటికి తిరుగుతూ వైసిపి పాలన తీరును ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో అరాచక పాలన పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు.సంక్షేమ పథకాల పేరుతో వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టి బాలయ్య, సీనియర్ నాయకులు జి వెంకయ్య,ఆర్ జగ్గారావు,పి వెంకటేశ్వర రెడ్డి,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,మోషే పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి - మంగళగిరి

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించడంలో విఫలమయ్యాయని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యు.ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం మంగళగిరి పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం 16వ మహాసభ స్థానిక టిప్పర్ల బజార్‌లోని షాదీఖానాలో జరిగింది. మహాసభకు టి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఉమామహేశ్వరరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ మంగళగిరి ప్రాంతంలో గత నలభై ఐదేళ్లుగా కార్మికుల హక్కుల కోసం సంఘంగా ఏర్పడి



మహాసభలో మాట్లాడుతున్న యు.ఉమామహేశ్వరరావు



మంగళగిరి పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటి

పోరాటాలు చేశామన్నారు. సంక్షేమ బోర్డు కోసం మంగళగిరి భావన నిర్మాణ కార్మిక సంఘం అలుపెరగని పోరాటం చేసిందని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి పోయిందని విమర్శిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల వల్ల ఇనుము, సిమెంటు తదితర అన్ని రకాల మెటీరియల్స్ ధరలు పెరగడంతో పనులు తగ్గి కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం, ప్రస్తుతం వైసిపి ప్రభు త్వం వెల్ఫేర్ బోర్డులో ఉన్న నిధులను దారి మళ్ళించడంతో వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నా రని మండిపడ్డారు. మంగళగిరి ప్రాం తంలో సిఐటియు అండతో కార్మికులు అనేక పోరాటాలు చేసే సమ స్యలను పరిష్కరించుకున్నారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు సంఘ టితంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికే ఉపయోగపడేలా పాలకులు పని చేయాలని, అందుకోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని వైఎస్ జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మి కుల పట్ల మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. 50 ఏళ్లు నిండిన కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కార్మికుల ఆందోళనకు మంగళగిరి ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలిరావాలని కోరారు. అనంతరం సిఐటియు మాజీ నాయకులు జెవి రాఘవులు, సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు ఎస్ఎస్ చెంగయ్య, సంఘం ప్రధాన కార్య దర్శి షేక్ జానీ భాష, సిఐటియు పట్టణ కార్య దర్శి వై.కమలాకర్ ప్రసంగించారు. మహాసభలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, సిఐటియు నాయకులు వి.పూర్ణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.శ్రీనివాసరావు, ఎం.శివారెడ్డి పాల్గొన్నారు. తొలుత సిఐటియు, భవన నిర్మాణ రంగ కార్మిక స ఘం పతాకాలను రెండు చోట్ల ఆవిష్కరించారు.

నూతన కమిటి ఎన్నిక

పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ 29 మందితో ఎన్నికైంది. అధ్యక్ష కార్యదర్శులుగా టి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీ భాష, కోశాధికారిగా డి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా బి.ఆంజనేయులు,సిహెచ్‌సత్యనారా యణ, బి. వెంకటేశ్వరరావు, ఎం.శివారెడ్డి, ఎల్. వెంకటేశ్వరరావు, ఎన్.వెంకయ్య, సహాయ కార్యదర్శులుగా జి.శేషగిరిరావు, వై. బుల్లియ, చంద్ర, వి.మాధవరావు, పి. శంకరరావు, డి.నరసింహారావు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' జయప్రదానికి ప్రచారం

ప్రజాశక్తి-దుగ్గిరాల

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న తలపెట్టిన కార్మిక కర్షక ర్యాలీ చలో ఢిల్లీ కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు మన్నవ నాగ మల్లేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని తుమ్మ పూడిలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేస్తూ



కరపత్రాలు పంచుతున్న ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివసాంబిరెడ్డి

ప్రచారం చేపట్టారు. బిజెపి అధి కారంలోకి వచ్చిన తర్వాత పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు ఆకా శాన్నంటాయని, దీంతో ప్రజలపై భారం పడు తోందని విమర్శించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ, పి.మార్తమ్మ, సిహెచ్ మార్త మ్మ, వెంకాయమ్మ, భూలక్ష్మి, దుర్గ, సుశీల, వైరాఘవులు తదితరులు పాల్గొ న్నారు. **తెనాలి:** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ సర్కార్ నిత్యావసరాల ధరలను గణనీయంగా పెంచి సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందని ఎపి రైతుసంఘం జిల్లా ఉపా ధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి విమర్శించారు. వచ్చే నెల 5న చేపట్టిన చలో ఢిల్లీ కరపత్రా లను రూరల్ గ్రామాలు తేలప్రోలు, కఠెవరం, కంచర్లపాలెంలో బుధవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎం.సాంబ శివరావు, కె.తాంకేశ్వరరావు పాల్గొన్నారు. **తాడేపల్లిరూరల్:** రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న, కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5న జరిగే కార్మిక కర్షక ర్యాలీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం



తుమ్మపూడిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

చేయాలని, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అన్నారు. బుధవారం ఎంటిఎంసి పరిధిలోని ప్రాతూరులో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లె కృష్ణ మాట్లాడుతూ మతోన్మాది బిజెపి ప్రభు త్వానికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు డోకిపర్తి రాజేంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి బత్తుల సంసోను, ప్రతాప్, చిన్న తదితరులు పాల్గొన్నారు. **తాడికొండ:** చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీని గద్దె నించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. తాడికొండలో ప్రచారంలో భాగంగా బస్టాండ్ సెంటర్‌లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో సుమారు పది లక్షలకు పైగా పాల్గొనబోతున్నట్లు చెప్పారు. మండలంలోని పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి, రోడ్ల నిర్మా ణం చేపట్టాలని, మంచి నీటి సమస్యను పరిష్కరించాలని, సమగ్ర భూ సర్వే సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తదితర డిమాండ్ల సాధనకు, స్థానిక సమస్యలపై రైతు, కార్మిక సంఘాలు ఉద్యమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. భాస్కర



రావు, జి.సత్య నారాయణ, పులి డేవిడ్, వై.నరసింహారావు, కె.వసంతరావు, కె.శ్రీనివాసరావు, మంగమ్మ, సాంబయ్య, దావీదు పాల్గొన్నారు.





కార్మికుల సమస్యలు పరిష్కరించండి

'ఆకలి పోరు' 3వ రోజు నిరసన

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని గ్రామపంచాయతి కార్మికుల సమ స్యల పరిష్కారం కోరుతూ ఫిరంగిపురంలో ఎపి గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 'ఆకలి పోరు' పేరుతో చేపట్టిన నిరసన కార్యక్రమం 3వ రోజు బుధవారం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. మండలంలో ఉన్న 150 మంది కార్మికుల్లో 100 మంది పదివేల లోపు జీతం తీసుకుంటున్నారని వీరికి కూడా 3 నుండి 8 నెలల పాటు జీతాలు బకాయి ఉన్నాయని అన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు ఇప్పటివరకు జీతాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందని , వారికి గ్రామ పంచాయతీలు వీరి జీతాలు భరించే పరిస్థితి లేదని అన్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వమే పదివేలకు తక్కువ లేకుండా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షులు వై.నేతాజీ, సిఐటియు మండల కార్య దర్శి ఎస్‌కె మస్తాన్‌వలి మాట్లాడుతూ మండలంలోని ప్రజానీకమంతా గ్రామపంచాయతి కార్మికుల 'ఆకలి పోరు' పోరాటానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పోరాట శిబిరం నుండి నుండి ప్రదర్శన ప్రారంభించి గ్రామ వీధిలో ప్రదర్శన నిర్వహించారు. దీక్షలో గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు సిహెచ్ రామారావు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బి.గురవమ్మ, బి.ఏసుకుమారి, పి.మార్తమ్మ, పి.కరుణమ్మ,చుక్కా రాజు, ఆశీర్వాదం, కర్ర వెంకయ్య, పచ్చల మస్తాన్,పులగూర వెంకయ్య., దార్ల శ్రీను, కె.ఏసు పాల్గొన్నారు. రైతు సంఘం నాయకులు సిహెచ్ అంజిరెడ్డి బాల్ రెడ్డి. ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్. చేనేత సొసైటీ ప్రెసిడెంట్ పి.బాబు సంఘీభావం తెలిపారు.



ఆకలిపోరు పోరాటానికి మద్దతు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఫిరంగిపురం మండంలోని పంచాయతి కార్మికులకు కనీసవేతనాలు అమలు జరిపి, జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. ఇచ్చే అరకొర జీతాలు, నెలల తరబడి జాప్యం చేయడంతో అక్కడ ఉన్న పంచాయతి కార్మికులు చేపట్టిన ఆకలి పోరాటానికి తాడేపల్లి పట్టణం నుండి సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని చెప్పారు. బుధవారం కృష్ణుడి గుడి సమీపంలో ఫిరంగిపురం పంచాయతి కార్మికులకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు కనీస వేతనాలు అమలు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

రాజధాని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించండి

రాజధానిలో పారిశుధ్య కార్మికులకు రావాల్సిన రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వి. దుర్గారావు డిమాండ్ చేశారు. రాజధాని పారిశుధ్య కార్మికులకు కూడా తాము అండగా ఉంటామని చెప్పారు. కామాక్షి, నాని, మస్తాన్, రమేశ్ పాల్గొన్నారు.

'పది' పరీక్షలపై సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్‌తో పాటు ఫొటో ఐడెంటిటీ ఒరిజనల్ తప్పక తీసుకురావాల్సి ఉంటుందని, సెల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలూ పరీక్షాకు తీసుకురాకూడదని చెప్పారు. చీఫ్ సూపరింటెండెంట్ బేసిక్ ఫోన్ మాత్రమే వాడాలని, పరీక్షల నిర్వహణలో వున్న ప్రతి ఒక్కరూ ఐడీ కార్డులు ధరించాలన్నారు. విద్యార్థుల ఫొటో, సిగ్నేచర్ ఐడీని ఇన్విజిలేటర్లు పరిశీలించాలన్నారు. పరీక్ష కేం ద్రాల వద్ద మహిళా పోలీసును నియమించాలని, పరీక్షా కేం ద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని పోలీస్ శాఖాధికారులకు సూచించారు. ప్రతి కేంద్రంలో సరైన ఫ్యాన్లు, విద్యుత్ సక్ర మంగా వుండేటట్లు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడా లని, సరిపడా టేబుల్స్, త్రాగునీరు అందించాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, డిఇఒ పి.శైలజ, ఎంఇఒ ఖుద్దూస్ పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలతో పాటు వేసవి కాలం దష్ట్యా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసు కోవాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో నిర్వ హిం చిన సమావేశంలో జెసి మాట్లాడారు. విద్యాశాఖ అధి.కారులు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే విద్యార్థులను నిశితంగా పరిశీలించి అనుమతించాలన్నారు. తప్పులు, మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని చెప్పా రు. పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి డిఇఒ అయిన గుంటూరు ఆర్‌జెడి సుబ్బారావు మాట్లాడుతూ పరీక్షల్లో కొత్తగా వచ్చిన మార్పులపై విద్యార్థులకు ఆయా పాఠశాల ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. ఎగ్జామినేషన్ సెంటర్‌లలో 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. ప్రశ్నాపత్రాల రవాణా సందర్భంలో కచ్చితంగా బందోబస్తు ఉంచాలని చెప్పారు.

కౌలురైతు చట్టంలో మార్పు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చినట్లుగా చూపి వారికి కౌలు రైతు గుర్తింపు కార్డు పుట్టించి వచ్చిన నిధులలో చేరి కొంత పంచుకుంటున్నట్లు తెలిపారు. ఈ అంశాలు కూడ వెలుగులోకి వచ్చిందన్నారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా ప్రభుత్వమే కౌలురైతులను గుర్తించాలని, రైతు భరోసా కింద ఎంపికైన కౌలు రైతుల పేర్లను గ్రామ సభల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండలంలో 870 మందికి కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వగా, అందులో గంగలకుంట గ్రామంలో 330, రచ్చమాలపాడు గ్రామంలో 100 ఉన్నట్లు వివరించారు. రచ్చమాలపాడు, గంగలపాడు గ్రామాలలో ఇచ్చిన కార్డులలో 280 వరకు నకిలీ కార్డులు అని , అవి ఎలా పుట్టించారు? వాటి ద్వారా నిధులు ఎలా డ్రా చేశారు? అనే అంశాలపై సమగ్ర విచారణ చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమ దిశగా వైసిపి పాలన

ప్రజాశక్తి - తుళ్లూరు



ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసిపి ప్రభుత్వ పాలన సాగుతోందని నియోజక వర్గ వైసిపి సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మండలంలోని మల్కాపురం లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చలివెంద్రం సురేష్, సందీప్, వరప్రసాద్ రెడ్డి, స్టాలిన్, సురేష్, రాంబాబు, రమణారెడ్డి, శేషగిరి రావు, జోజి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి-ఫిరంగిపురం

మండలంలోని అమీనాబాద్‌లోని గవర్నమెంట్ స్థలాలను, ఫిరంగిపురం రైల్వే స్టేషన్ లోని డబుల్ లైన్ పనులను, స్థానిక వైఎస్సార్ చేయూత డ్వాక్రా మహిళా మార్ట్‌ను గుం టూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి బుధవారం సందర్శించారు.



భూ రీ సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న జెసి

ఆమె వెంట తహసీల్దార్ పద్మ నాభుడు మండల సర్వేయర్ వెంకటేశ్వరరావు డ్వాక్రా ఏపీఎం సుజాత అమీనాబాద్ సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు,

మంగళగిరిపాడు సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని మంగళగిరిపాడు గ్రామ సచివాలయాన్ని గుంటూరు జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం తనిఖీ చేశారు. భూ రీసర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కొన్ని దశాబ్దాల కాలం నుండి రైతులకు ఇబ్బందిగా ఉన్న ఈనాం భూములపై గ్రామ రైతులతో జేసి మాట్లాడారు. భూమి సర్వేలో భాగంగా గ్రామ రైతులు అధికారులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో ప్రభాకర్‌రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆర్.సి వెంకట శివరామిరెడ్డి, సర్వే ఎడి రూప్లా నాయక్ తాసిల్దార్ జి కరుణకుమార్, పలువురు సచివాలయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో డ్వాక్రా మహిళా మార్ట్‌ను సందర్శించిన జెసి రాజకుమారి

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

ఇంటర్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ఉదయం ప్రారంభ మయ్యాయి. తొలి రోజున జూనియర్ ఇంటర్ విద్యార్థులకు తెలుగు, సంస్కృతం పరీక్షలు నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకూ పరీక్ష జరుగుతున్న నేపథ్యంలో ఉదయం ఏడు గంటల నుంచే విద్యార్థులు పరీక్ష కేం ద్రాలకు చేరుకోవడం కనిపించింది. ప్రైవేటు కళాశాలల విద్యార్థులు ఆయా సంస్థల వాహనాల్లో తరలిరాగా, కొందరిని తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలు, ఆటోల్లో పరీక్ష కేం ద్రాలకు చేర్చారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది. పట్టణంలో మొత్తం 11 పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. విస్సార్ అండ్ ఎన్వీఆర్, జెఎంజె మహిళా కళాశాల, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కళాశాల, నెహ్రూ నికేతన్, రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎన్ఆర్ఐ, వైష్ణవి జూనియర్ కళాశాల, బుర్రిపాలెం రోడ్డులోని శ్రీచైతన్య, టూటౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డులోని శ్రీచైతన్య కళా శాల, వివేక జూనియర్ కళాశాల. నారా యణ జూనియర్ కళాశాలలు పరీక్ష కేం ద్రాలుగా ఉన్నాయి. మొత్తం మీద తొలి రోజున పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమైంది.



వివేక కళాశాల వద్ద రూమ్ ప్లాన్‌ను చూస్తున్న విద్యార్థినీవిద్యార్థులు



నెహ్రూ నికేతన్ వద్ద హాల్‌టికెట్ నెంబర్ చెక్ చేసుకుంటున్న విద్యార్థులు

వామపక్ష అభిమాని మృతి

ప్రజాశక్తి-మంగళగిరి

వామపక్ష అభిమాని పరుచూరిసురేష్ బాబు (76) బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మతి చెందారు. సిపిఎం నేతలు ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, ఎం.రవి, పార్టీ సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి.బాలకృష్ణ , పార్టీ నాయకులు వై .కమలాకర్, బి. వెంకటేశ్వర్లు, ముసలి పకీరయ్య, వేముల దుర్గారావు, నవీన్, బాలాజీ పాల్గొన్నారు.



భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్న సిపిఎం నేతలు

అనధికారిక పురుగమందు నిల్వలు సీజ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పురుగు మందుల దుకాణాలపై వ్యవసాయాధికారులు బుధవారం దాడులు చేశారు. ఏడిఏ కె.వెంకటరావు నేతృత్వంలో స్థానిక మారీసుపేట గుర్రాల సందులో ఉన్న పురుగుమందుల డీలర్ నీలిశెట్టి నరశింహారావు షాపులో పురుగు మందు నిల్వలు, స్టాకు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. అయితే స్టాకు రిజిస్టర్‌లో నమోదు చేయని ఎనిమిది రకాల పురుగు మందులను గుర్తించారు. అలాగే రైతులకు బిల్లులు చెల్లించకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి, పురుగు మందులను సీజ్ చేశారు. సీజ్ చేసిన పురుగు మందుల విలువ రూ.1,50,071 ఉంటుందని మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్ తెలిపారు. అనధికార విక్రయాలను ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ - పంటలో వివరాలు సరిచూసుకోండి

ప్రజాశక్తి - చేబ్రోలు

ఈ పంట నమోదు సమయంలో ఏమైనా రైతుల వివరాలు తప్పొప్పులు ఉన్న ఎడల రైతులు గ్రామ వ్యవసాయ సహాయకునికి వివరాలు అందించి సరి చేయించుకోవాలని తెలిపిన ఎడిఎ పొన్నూరు. సి.హెచ్.తిరుమలదేవి. బుధవారం చేబ్రోలు మండలంలోని అన్ని గ్రామాలలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఇ- పంట సోషల్ ఆడిట్ జాబితాను రైతుల సందర్శన కోసం ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస నాయక్ తెలిపారు. జాబితాలో తప్పు, ఒప్పులు ఉంటే కనుక రైతులు వారి సచివాలయం పరిధిలోని రైతు భరోసా కేంద్రలో వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేస్తే సరిచేస్తారని చెప్పారు. ఈ జాబితాలో ఉన్న రైతులకు మాత్రమే ఇన్స్యూరెన్స్, ప్రొక్యూర్మెంట్ కు అర్హులు అని తెలిపారు.



తాగునీటి బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి -ఫిరంగిపురం



మండలంలోని యర్రగుంట్లపాడు ఎస్సీ కాలనీలో తాగునీటి బోరుకు మరమ్మతులు నిర్వహించేలా తాడికొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కత్తెర సురేష్ చర్యలు చేపట్టారు. ఇందుకుగాను ఆయన తన సొంత నిధులను వెచ్చించి సమస్యను పరిష్క రించారు. తన సొంత నిధులను వెచ్చించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కాగా, ఈనెల 13వ తేదీన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యర్రగుంట్లపాడు ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన వారి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీటి బోరు పనిచేయటం లేదని కొన్నాళ్లుగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

గడ్డివామి దహనం.. రూ.20 లక్షల నష్టం

ప్రజాశక్తి-తాడేపల్లి



తాడేపల్లి పట్టణంలోని అంబేద్కర్ కాలనీ సమీపంలో ఎర్రమస్తాన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో మంగళవారం అర్ధ రాత్రి భీమిరెడ్డి చిన్ని, తరుణ్‌కుమార్‌రెడ్డిలకు సం బంధించిన 90 ఎకరాల గడ్డివామి అగ్నికి ఆహుతైంది. మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉంటారని భావిస్తున్నారు. నాలుగు వైపులా గడ్డి వామికి మంటలు పెట్టడంతో కచ్చితంగా కక్ష గట్టి కొంత మంది కావాలని చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మంగళగిరి, విజయ వాడకు చెందిన అగ్నిమాపకశకటాలు ఈ ప్రాంతానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. గాలి పెద్దగా లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. పక్కనే రెక్కాడితే గాని డొక్కాడని సుమారు 80 పేద కుటుంబాలు వారు నివసిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం సుమారు రూ.20 లక్షలు ఉంటుందని బాధితులు తెలి పారు. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న వైసిపి సీని యర్ నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి బాధితులను పరా మర్శించారు. ఈ ఘటన పిరికిపంద చర్యగా అభి వర్ణించారు.

రైతు సంఘం నాయకుల ఖండన

ఈ ప్రమాద ఘటనలో నష్టపోయిన బాధిత రైతులను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, మండల అధ్యక్షులు మోదుగుల శ్రీనివాస్‌రెడ్డి, బి.గోపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు. నష్టపోయిన రైతులకు సానుభూతి తెలిపారు. వైసిపి నాయకులు మేక అంజిరెడ్డి కూడా పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 142/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

SRIDEVI PULA & Other
.... **Opponents**

To
1. SRIDEVI PULA, S/o. Rama Krishna, aged about: 0years, Occ: Business, R/o. 1-8, ANJANEYA SWAMY BAJARU NARAMALAPADU, KARAMPUDI MD, GUNTUR,GUNTUR.
2. SRINIVASA RAO VUYYALA, S/o.NAGESWARA RAO, aged about 42 years, Occ: RTC Driver, R/o. H.No. 2-31A, ERUKUPALLE POST, MUPPALA MANDAL, GUNTUR,ANDHRA PRADESH.
3. RAMA KRISHNA PULA, S/o.VENKATA RAMAIAH, aged about 37 years, Occ: Branch Manager, R/o. H.No. 1-8, ANJANEYA SWAMY BAJAR, NARAMALAPADU, KARAMPUDI GUNTUR,ANDHRA PRADESH.
4. SRINIVASA RAO TURAKA, S/o.YEDUKONDALU, aged about 32 years, Occ: ABM, R/o. H.No. 20-18-730, D.S.NAGAR, 4th Line,Etukur Road Guntur Town And District.,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.
NARASARAO PET, Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 143/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

HANUMANTA RAO KUMBHA & Other
.... **Opponents**

To
1. HANUMANTA RAO KUMBHA, S/o. Sambaiah, aged about: 35years, Occ: Business, R/o. H.No.3-130, Reddygudem Village,Rajupalem Mandal, Guntur District.,ANDHRA PRADESH.
2. Mr. HANUMANTA RAO KUMBHA, S/o. Sambaiah, aged about: 35years, Occ: Business, R/o. H.No.3-130, Reddygudem Village,Rajupalem Mandal, Guntur District.,ANDHRA PRADESH.
3. KOTESWARA RAO KUMBHA, S/o.Venkateswarlu, aged about 37 years, Occ: Business, R/o. H.No.11-294,, IVTh Line, TelecomNagar,Nagaralu, Guntur District,ANDHRA PRADESH.
4. VENKATA RAO PALAPARTHI, S/o.Vasantha Rao, aged about 41 years, Occ: Track Man, R/o. H.No.2-137,, Irukupalem Village,Madala Post, G Muppalla Mandal, Guntur District.,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 144/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

JAMEELA SHAIK & Other .... **Opponents**

To
1. JAMEELA SHAIK, W/o. Mahaboob Jani, aged about: 30years, Occ: House Wife, R/o. H.No. 12-45, Sri Kaasi Lingeswara Colony, Narasaraopet Town, Guntur District, ANDHRA PRADESH .
2. PRUDHVI RAJ NAGANDLA, S/o.Prabhu Das, aged about 29 years, Occ: Junior Asst, R/o. H.No. 6-112-258, Rajeev Gandhi Colony, Ganapavaram Village, Nadendla Mandal, Guntur District,ANDHRA PRADESH.
3. VISESHA MONDITHOKA, W/o.Prudhvi Raj, aged about 26 years, Occ: Watch Woman, R/o. H.No. 6-112-258, Rajeev Gandhi Colony, Ganapavaram Village, Nadendla Mandal, Guntur District,ANDHRA PRADESH. 4. MOHATAD BUDA SHAIK, S/o.Mahaboob Subhani, aged about 39 years, Occ: Asst Line Man, R/o. H.No. 6-220, Chinna Thuraka Palem, Yalamanda, Narasaraopet, Guntur District,ANDHRA PRADESH. 5. MAHABOOB JANI SHAIK, S/o.Khadar Vali, aged about 36 years, Occ: Computer Operater, R/o. H.No. 12-45, Sri Kaasi Lingeswara Colony, Narasaraopet, Guntur District,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.
NARASARAO PET, Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 145/2021

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

VENKATALAXMI BELLAMKONDA & Other .... **Opponents**

To
1. VENKATALAXMI BELLAMKONDA, W/o. Bangaraiah, aged about: 52years, Occ: A w Worker, R/o. SB-144, POLICE STATION LINE V P SOUTH, NAGARJUNA SAGAR, GUNTUR,ANDHRA PRADESH.
2. YOGESWARA RAO BELLAMKONDA, S/o.BANGARAIAH, aged about 36 years, Occ: Rtc Conducter, R/o. 3-24C, BELLAMKONDA VARI PALEM, MACHERLA MANDAL, GUNTUR DIST,ANDHRA PRADESH. 3. BALA KANDULOTHU, S/o.BRAHMAMU NAYAK, aged about 35 years, Occ: Rtc Conducter, R/o. 6-67, KONDRAMUTLA, GUNTUR,GUNTUR DIST,A.P. 4. GOVINDA CHARI CHUNDURU, S/o.VEERALALA CHARI, aged about 26 years, Occ: Rtc Conducter, R/o. 12-2-1/1, BESIDE SRINIVASA MAHAL, MACHERLA 5. POST AND MANDAL, GUNTUR DIST,ANDHRA PRADESH. BALA NAIK BANAVATHU, S/o.GOVINDA NAIK, aged about 44 years, Occ: Rtc
6. Conducter, R/o. 13-1-442/1, 13TH WARD,MACHERLA POST AND MANDAL, GUNTUR DIST,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.
NARASARAO PET, Date: 13-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 145/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

KOTESWARA RAO VADLAMUDI & Other
.... **Opponents**

To
1. KOTESWARA RAO VADLAMUDI, S/o. S/o. Mallikharjuna Rao, aged about: 58years, Occ: Asst Executive Engineer, R/o. H.No.29-652, Ramalayam Back Street, Near Mandal Parishad Office, Vinukonda Town, Guntur District,ANDHRA PRADESH.
2. VENKATA NAGESWARA RAO BETHAMCHARLA, S/o.Peda Anantha Ramaiah, aged about 52 years, Occ: Asst Executive Engineer, R/o. H.No.1-1, 5th Line,, Prasesh Nagar, Narasaraopet Town, Guntur District.,ANDHRA PRADESH.
3. KALESHA VALI SHAIK, S/o.Nasar Vali, aged about 35 years, Occ: Line Man, R/o. H.No.32-51, Near Maseed Bazar, Indira Nagar,Vinukonda Town, Guntur District.,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 146/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

SIVAIAH KANDRAKONDA & Other
.... **Opponents**

To
1. SIVAIAH KANDRAKONDA, S/o. Koteswara Rao, aged about: 45years, Occ: RTC Driver, R/o. H.No.102A-3, Venkatapathi Colony, Near Thirupathamma Temple, Sattenapalli Town, Guntur District,ANDHRA PRADESH.
2. DURGA RAO GARITEPALLI, S/o.Bhadraiah, aged about 40 years, Occ: RTC Driver, R/o. H.No. 20-2-73/15, Venkatapathi Colony,Sattenapalli Town, Guntur District,ANDHRA PRADESH.
3. SAMBASIVA RAO MAKKENA, S/o.Venkat Rao, aged about 40 years, Occ: RTC Driver, R/o. H.No.4-38,Tondapi Post, Muppalla Mndal, Guntur District,ANDHRA PRADESH.
4. SRINIVASA RAO VUYYALA, S/o.Nageswara Rao, aged about 43 years, Occ: RTC Driver, R/o. H.No.4-654, Irukupalem Post.,Muppalla Mandal, Guntur District,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.
NARASARAO PET, Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 147/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

PRASAD MATTA & Other
.... **Opponents**

To
1. PRASAD MATTA, S/o. Samba Siva Rao, aged about: 34years, Occ: Business, R/o. H.No.1-1-18/D, Barampet, Near Sisumandir Road, Narasaraopet Town, Guntur District,ANDHRA PRADESH.
2. SIVA SHANKARA PRASAD PULI, S/o.Venkateswara Rao, aged about 35 years, Occ: Branch Manager, R/o. H.No.1-202/1, R.S. Plaza,,Jupalli Center, Vinukonda Road, Narasaraopet Town, Guntur District,ANDHRA PRADESH.
3. VENKATA RAO BADDULA, S/o.Subbaiah, aged about 26 years, Occ: A.O, R/o. H.No.1-202/1, R.S Plaza,, Jupalli Center, Vinukonda Road, Narasaraopet Town, Guntur District.,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 148/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

RAJYALAKSHMI BELLOMKONDA & Other
.... **Opponents**

To
1. RAJYALAKSHMI BELLOMKONDA, W/o.late Narendra Kumar, aged about: 28years, Occ: Business, R/o.H.No.10-8-16/2, Arundelpeta, Near Mahalakshmamma Chettu,, Narasaraopet Town, GunturDistrict., ANDHRA PRADESH.
2. KABBAIAH KASA, S/o.Nageswara Rao, aged about 49 years, Occ: Collection Incharge, R/o. H.No.1-202/1, R.S. Plaza, Jupalli Center, Vinukonda Road,, Narasaraopet Town, Guntur District,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 06-03-2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 150/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. ., Sattenapalli Branch Represented by its, Legal Officer.
.... **Disputant**

A N D

NAGARAJ JANGAM & Other .... **Opponents**

To
1. NAGARAJ JANGAM, S/o. Sangeetha Rao, aged about: 38years, Occ: Junior Asst, R/o. H.No.25-25-21/C, Near Ambedkar Statue, Nethaji Nagar Colony, Lalpuram Road, Guntur Town and District,ANDHRA PRADESH.
2. ANITHA YAMARTHI, w/o. Karra Koteswara Rao, aged about 39 years, Occ: Staff Nurse, R/o. Reddy Nagar, 6th Ward,Vinukonda Town, Guntur District., ANDHRA PRADESH.
3. MANIKYAMMA PAYARDA, W/o. Karra Indradhanassu, aged about 43 years, Occ: Staff Nurse, R/o. SiddhardhaNagar,VInukonda Town, Guntur District.,ANDHRA PRADESH.
4. CHINNA SUBBAYAMMA KOMMATHOTI, W/o. Vallanki Prasad, aged about 40 years, Occ: Staff Nurse, R/o.H.No.29-2156/3/CD, Siddharda Nagar, Vinukonda Town, Guntur District,ANDHRA PRADESH.
5. LAKSHMI RAJYAM PRATHIGUDUPU, W/o. Tummeda Satyanarayana Raju, aged about 55 years, Occ: Head Nurse, R/o.H.No.A3/19, Prasanthi Nagar, Chilakaluripet Road,, Narasaraopet Town, Guntur District.,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 25-03-2023. Hence, you are hereby informed to appear before this court on 25-03-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE, Guntur Dist.
